ప్రజాశక్తి
మంగళవారం 19 డిసెంబర్ 2023
5

తుపాను బాధిత రైతుల గుర్తింపు

ప్రజాశక్తి -అనంతగిరి:మండలంలోని ఇటీవల తుఫాన్ ప్రభావం కారణంగా పంటలు కోల్పోయిన రైతులకు ప్రత్యేక సర్వే నిర్వహించి బాధితులను గుర్తించడం జరిగిందని వ్యవసాయ శాఖ ఏవో ఉమామహేశ్వరి సోమవారం స్థానిక విలేకరులతో తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో తుఫాన్‌కి ముందే పంటలు కొంతమేర పూర్తి చేసి ఉండడంతోనే క్రాప్ డామేజ్ మరింత తగ్గిందన్నారు. ప్రభుత్వానికి మరో రెండు మూడు రోజుల్లో నివేదిక అందజేస్తామని ఆమె తెలిపారు ఏవైనా నష్టపోయిన రైతులు ఉన్నట్లయితే నేరుగా తమ కార్యాలయానికి లేదా అందుబాటులో ఉన్న సచివాలయ కేంద్రాల్లో వెళ్లి అగ్రికల్చర్ అసిస్టెంట్లకు ఆధారాలను అందజేయవచ్చునని ఆమె పేర్కొన్నారు.

మాట తప్పిన జగన్‌కు గుణపాఠం

అంగన్‌వాడీల ఆందోళనలు ఉధృతం - పలుచోట్ల ర్యాలీలు, ధర్నాలు, మానవహారాలు

పాడేరులో మాట్లాడుతున్న అప్పలనర్స

ప్రజాశక్తి-పాడేరు:అంగన్వాడీలకు తెలంగాణ కంటే అదనంగా వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా, ఉద్యమిస్తున్న అంగన్వాడీలపై నిర్బంధాన్ని సిఎం జగన్ ప్రయోగిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి పి.అప్పలనరస పిలుపునిచ్చారు. సోమవారం పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడీల ఏడవ రోజు సమ్మె సందర్భంగా ధర్నా నిర్వహించారు. అంతకుముందు నిరసన దీక్ష శిబిరం నుంచి పాడేరు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిస్తూ సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరారు. ఈ కార్యక్రమానికి మద్దతు పలుకుతూ మాట్లాడారు. సమస్యను పరిష్కరించవలసిన ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లు తాళాల పగలగొట్టాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం చట్ట విరుద్ధమని చర్యని అన్నారు.సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, 21న చింతపల్లి వస్తున్న ముఖ్యమంత్రి జగన్ అంగన్వాడీల వేతనం పెంచుతూ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసు నుండి పాత బస్టాండ్ మీదుగా అంగన్వాడీల ర్యాలీ కొనసాగింది. సబ్ కలెక్టర్ లేక పోవడంతో కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం పాత బస్టాండ్ వద్ద మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎల్.సుందర్రావు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షులు కొండమ్మ పాల్గొన్నారు.

అరకులోయలో మానవహారం

ముంచింగిపుట్టు:అంగన్వాడీల సమ్మె ఏడవ రోజుకు చేరింది. స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద మానవహారంగా ఏర్పడ్డారు ఈ సందర్భంగా సిపిఎం నేత, వైస్ ఎంపీపీ 1 పాటుబోయి సత్యనారాయణ మాట్లాడుతూ, అంగన్వాడిలకు కనీస వేతనం రూ.26 వేలు పెంచి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు, గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు, లక్ష్మీపురం సర్పంచ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కొర్ర త్రినాథ్, అంగన్వాడీల సంఘం నాయకులు గౌరవ అధ్యక్షులు కాంతమ్మ, ఉపగౌరవ అధ్యక్షురాలు సత్యవతి, మౌలమ్మ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

సీలేరులో మానవహారం

పెదబయలు :మండల కేంద్రంలో అంగన్వాడీ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 7వ రోజు నిరసన కొనసాగింది. పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా నాయకులు సన్నిబాబు మాట్లాడుతూ, ప్రభుత్వం సమస్యలు పరిష్కరించే వరకు నిరసనలు ఆపేది లేదన్నారు. ఎంపీడీఓ బుక్క విగ్నేష్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏ యూనియన్ అధ్యక్షులు నీలకంఠం, కార్యదర్శి సుందర్ దేవ్, ప్రసాద్ అంగన్వాడీల నాయకురాలు టి.రాజమ్మ, సుశీల, చెట్టి పద్మావతి, మంగమ్మ పాల్గొన్నారు.

అరకులోయ : ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీలు, మినీ అంగన్వాడీలు, ఆయాలు స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించారు. అంగన్వాడీల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీల వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దురియా నాగమణి మాట్లాడుతూ, వారం రోజులపాటు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం విచారకరమన్నారు. మాట తప్పను మడమ తిప్పను అంటే ఇదేనా అని ఆమె ప్రశ్నించారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలాదేవ్ మాట్లాడుతూ, అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు సచివాలయ సిబ్బందితో పూనుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడిల యూనియన్ నాయకులు పాంగి. వెంకటలక్ష్మి, కొర్రా లక్ష్మి నిర్మల, రాధ భారతి, వి.భావని, వంజన, పి.గౌరమ్మ, డి.సంగీత, లలిత కుమారి పాల్గొన్నారు.

అనంతగిరి:ప్రభుత్వం అంగన్వాడీలను భయ భ్రాంతులకు గురి చేసి అంగన్వాడీ కేంద్రాలు తెరవడం మానుకోవాలని స్థానిక జెడ్పిటిసి దీసరి గంగరాజు డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ న్యాయపరమైన డిమాండ్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. అంగన్వాడి సెంటర్ల తాళాలు పగుల గొట్టి తెరిసేందుకు ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్, నాగులు అంగన్వాడి మండల యూనియన్ నాయకురాలు సిఎస్, కళావతి పి, మంజుల, చిలకమ్మ పాల్గొన్నారు

అంగన్వాడీల ఐటిడిఎ ముట్టడి

రంపచోడవరం ం తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఏడు రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలు సోమవారం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ ఆధ్వర్యంలో రంపచోడవరంలో భారీ ర్యాలీ నిర్వహించి, ఐటీడీఏ కార్యాలయాన్ని ముట్టడించారు. ఐటిడిఎ పిఒకు వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అంగన్వాడీలు ఐటీడీఏ ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ అంగన్వాడీలు ఏడు రోజులుగా శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే రెచ్చగొట్టే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. కేంద్రాల తాళాలను బద్దలుగొట్టకుండా ఐటీడీఏ పీవో స్పష్టమైన హామీ ఇస్తేనే నిరసన నిలుపుదల చేస్తామని స్పష్టం చేశారు. దీంతో ఐటీడీఏ ఏపీవో శ్రీనివాస్ ఐటీడీఏ పీవోతో సంప్రదించి అంగన్వాడీ కేంద్రాలు తాళాలు బద్దలు కొట్టకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి నిర్మల, నాయకులు రాణి, రామలక్ష్మి, రత్నకుమారి, వెంకటలక్ష్మి, బేబీ రాణి, సింగారమ్మ, నాగదేవి, ప్రసూన, బేబీ, చిన్ని కుమారి, చంద్రకళ పాల్గొన్నారు.

చింతూరు : అంగన్వాడీ కార్యకర్తల ఆందోళనలో భాగంగా సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో చింతూరు మండల కేంద్రం నుండి ఎర్రంపేట ఐటిడిఏ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అక్కడ బైఠాయించారు. దీంతో పోలీసులు భారీగా మోహరించారు. నెలకు వేతనం రూ.26వేలు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, జీవిత బీమా సౌకర్యం కల్పించాలని, అధికారుల వేధింపులు అరికట్టాలని నినాదాలు చేశారు. అనంతరం ఐటీడీఏ ఏపీవో కే సుజాతకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కొమరం పెంటయ్య, పునెం సత్యనారాయణ, ఏఐటీయూసీ నాయకురాలు సీతామహాలక్ష్మి, గిరిజన సంఘం నాయకులు సీసం సురేష్ వీరబోయిన దిలీప్, యూనియన్ నాయకులు ముచ్చట జయమ్మ, సిహెచ్ సత్యవతి, కనకదుర్గ, నూకరత్నం, రాజేశ్వరి, రంగమ్మ, అన్నపూర్ణ, లలిత, జయ కుమారి, వీర కుమారి, వీరమ్మ, వసంత పాల్గొన్నారు.

చింతూరులో...

విఆర్.పురం : మండలంలోని రేఖపల్లిలో అంగన్వాడీలు చేపట్టిన ఆందోళన ఏడో రోజు కొనసాగింది. వీరికి గిరిజన సంఘం మండల కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్, మాజీ జడ్పీటిసి ముత్యాల రామారావు, సీపీఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, మండల నాయకులు పంకు సత్తిబాబు, వాళ్ళ కృష్ణారెడ్డి, సుబ్బారావు, హాజరత్, లక్ష్మణ్‌రావు, ఖాదర్, గొర్రె వెంకటేష్, కారం సత్తిబాబు తదితరులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

సీలేరు : అంగన్వాడీల సమ్మె విచ్ఛిన్నం చేసే కుట్ర విరమించుకొని పరిష్కార మార్గం చూపాలని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ డిమాండ్ చేశారు. జీకే వీధి మండల కేంద్రంలో అంగన్వాడీలు ఏడో రోజు సమ్మెలో భాగంగా మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి గడుతూరు సత్యనారాయణ, ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు సత్యవతి, అప్పలనరస, అంగన్వాడీలు పాల్గొన్నారు.

కొయ్యూరు : కొయ్యూరు మండల కేంద్రంలో అంగన్వాడీలు చేపట్టిన ఆందోళన ఏడో రోజు కొనసాగింది.

తాళాలు బద్దలుగొట్టడాన్ని అడ్డుకున్న తల్లిదండ్రులు

కొయ్యూరు : కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం అంగన్వాడి సెంటర్ తాళాన్ని బద్దలు కొట్టి బలవంతంగా తెరిపించడానికి సచివాలయం మహిళా పోలీసు ప్రయత్నం చేయగా, పిల్లల తల్లిదండ్రులు అడ్డుకున్నారు. అంగన్వాడీ కేంద్రం ముందు బైఠాయించారు. అంగన్వాడీ సమస్యలను పరిష్కరించకుండా సెంట్రల్ తెరవడం సరి కాదంటూ వారు స్పష్టం చేశారు. అలాగే మండలంలోని కొండగోకిరి అంగన్వాడి సెంటర్ తాళాలు, తలుపులు, సచివాలయం వీఆర్వో బద్దలగొట్టారు. అధికారుల చర్యలను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వై అప్పలనాయుడు తీవ్రంగా ఖండించారు.

అనంతగిరిలో ర్యాలీ చేపడుతున్న గంగరాజు, అంగన్‌వాడీలు

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పాల్గుణ

ఆలయానికి రోడ్డు మంజూరు

ప్రజాశక్తి-డుంబ్రిగుడ:మండలంలోని పోతంగి పంచాయతీ పెద్దదేముడు ఆలయానికి గ్రావెల్ రోడ్డు మంజూరు చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే పాల్గుణ చెప్పారు. పెద్ద దేవుడు మహోత్సవంలో భాగంగా సోమవారం ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలను ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అందరూ ఉసుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచి వెంకటరావు, ఎంపీటీసీ సభ్యురాలు గీత, మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు భాస్కరరావు, మాజీ జడ్పిటిసి సభ్యుడు శ్రీరాములు, టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి స్వామి పాల్గొన్నారు.

20న సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-డుంబ్రిగుడ:మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 20న సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఉషారాణి సోమవారం తెలిపారు. ఎంపీపీ ఈశ్వరి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగు తుందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు విధిగా రికార్డులతో సహా తప్పక హాజరు కావాలని కోరారు. సమావేశానికి గైర్హాజరైన అధికారులపై శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కేక్‌ను కట్ చేస్తున్న చిన్నారులు

క్రిస్మస్ వేడుకలతో సందడి

ప్రజాశక్తి-హుకుంపేట:మండలంలోని పట్టం పంచాయతీ కుమ్మరిపుట్టు గ్రామంలో సోమవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముందుగా చిన్నారుల పాటలు, నృత్యాలు అలరించాయి. బాల యేసు జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం ఫెలోషిప్ సెక్రెటరీ కే.జేమ్స్ దైవ సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ యోహన్, ఫిలిప్పు, రాజారావు, సమూయేలు, సభ్యులు ఆనంద్, విజయ్, నాయకులు కొర్ర సుక్రన్న పాల్గొన్నారు.

స్టాక్ పాయింట్ల ముసుగులో మైనింగ్

- గిరిజనుల పేరున నిల్వ కేంద్రాలకు అనుమతులు
- బ్రోకర్లు, స్థానిక నేతలు, అధికారుల అండదండలు

స్టాక్ పాయింట్‌లో నిల్వ ఉంచిన తెల్లరాయి

ప్రజాశక్తి-చింతూరు

ఒడిశాలో తవ్వకాలు చేసిన తెల్లరాయిని నిల్వ చేసుకొనేందుకు కావాల్సిన స్టాక్ పాయింట్లకు చింతూరు ఏజెన్సీలో గిరిజనుల పేరున అనుమతులు పొంది, ఆ ముసుగులో ఇక్కడ కూడా పెద్ద మొత్తంలో తెల్లరాయి తవ్వకాలు సాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి స్థానికంగా బ్రోకర్లు, కొంత మంది నాయకులు, అధికారులు ముడుపులు తీసుకొని సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. వీరి అండ దండలతోనే అక్రమార్కులు పెట్రేగిపోతున్నారని పలువురు విమర్శిస్తున్నారు.

ఏజెన్సీలో మైనింగ్‌కు, వ్యాపారాలకు అనుమతులు గిరిజనుల పేరు మీదే లభిస్తాయి. దీంతో తెల్లరాయి అక్రమార్కులు అమాయక గిరిజనులను అడ్డుపెట్టుకొని, వారి పేరు మీద అనుమతులు తెచ్చుకొని తెల్లరాయి దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్నారు. మైనింగ్ అక్రమార్కులు ఏజెన్సీలోని కొంత మంది బ్రోకర్ల ద్వారా గిరిజనులకు మాయ మాటలు చెప్పి, అన్నీ తాము చూసుకుంటాం, మీకేం కాదు అని వారికి నచ్చజెప్పి, తమ వ్యాపారాలకు కావాల్సిన పత్రాలపై సంతకాలను చేయించుకొని, తద్వారా అనుమతులు తెచ్చుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందు కోసం కొద్ది మొత్తంలో డబ్బులను ఆ అమాయక గిరిజనులకు ముట్టజెప్పి, స్టాక్ పాయింట్ల ముసుగులో కోట్లు విలువచేసే గుట్టలను పిండి చేసి కాసులు పంట పండించుకుంటున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

చింతూరు మండలంలో తెల్లరాయిని స్టాక్ పెట్టేందుకు గతంలో గూడూరు, మదుగూరు, కుయుగూరు గ్రామాల్లో గిరిజనుల పేరు మీద అనుమతులు తెచ్చుకున్నారు. కుయుగూరు గ్రామంలో తెల్లం మంగయ్యకు చెందిన 34/6 సర్వే నెంబర్‌లో 0.24 సెంట్లలో తెల్లరాయి స్టాక్ పెట్టేందుకు సోడే పార్వతి పేరున అనుమతులు తెచ్చుకున్నారు. మధుగూరు గ్రామంలో కారం రాఘవయ్య, తమ్మయ్యకు చెందిన 7/3 సర్వే నెంబర్‌లో 6.70 ఎకరాల్లో స్టాక్ పాయింట్‌కు పాంద్రు దుర్గారావు పేరు మీద, గూడూరు గ్రామంలో మడివి గంగమ్మకు చెందిన 94/2 సర్వే నంబర్‌లో 1.13 సెంట్లలోనూ తెల్లరాయి స్టాక్ పెట్టేందుకు అనుమతులు ఉన్నట్లు చింతూరు తహశీల్దార్ సుబ్బరావు తెలిపారు.

అయితే చింతూరు ఏజెన్సీలో తెల్లరాయి తవ్వకాలకు ఎటువంటి అనుమతుల్లేవు. ఒడిశాలో మైనింగ్ చేసిన రాయిని తీసుకొచ్చి ఇక్కడ స్టాక్ పాయింట్ల వద్ద నిల్వ చేసి, గ్రేడింగ్ చేసి, ఇక్కడ నుండి ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. ఈ ముసుగులో చింతూరు ఏజెన్సీలోనూ తెల్లరాయి తవ్వకాలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నెల రోజుల క్రితం స్టాక్ పాయింట్ల వద్ద జెసిబి, లారీని పట్టుకొని, జరిమానా విధించి విడిచిపెట్టారు. అయితే ఇప్పటికీ చింతూరు ఏజెన్సీలో తెల్లరాయి తవ్వకాలు సాగుతున్నట్లు విమర్శలున్నాయి. స్టాక్ పాయింట్లకు గిరిజనుల పేరు మీద అనుమతులు తెచ్చుకోవడానికి, ఇక్కడ అనధికారిక తవ్వకాల చేయడానికి మైనింగ్ మాఫియాకు స్థానిక నాయకులు, బ్రోకర్లు, అధికారుల అండదండలు ఉన్నట్లు, దీని కోసం వీరికి ముడుపులు ముడుతున్నట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అక్రమ మైనింగ్‌కు పాల్పడిన కఠిన చర్యలు

తెల్లరాయి స్టాక్ పాయింట్లకు గతంలో అనుమతులు తెచ్చుకున్నారు. తెల్లరాయి తవ్వకాలకు ఎటువంటి అనుమతులు లేవు. తెల్లరాయి తరలింపుపై రెవెన్యూ శాఖ నిఘా పెట్టింది. ఎవరైనా అక్రమ మైనింగ్‌కి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం.

- సుబ్బారావు, చింతూరు తహసీల్దార్

స్పందనకు 38 దరఖాస్తులు

ప్రజాశక్తి-రంపచోడవరం

స్థానిక ఐటిడిఎ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 38 దరఖాస్తులు వచ్చాయి. వాటిని రంపచోడవరం ఐటీడీఏ ఏపీఓ జనరల్ సిహెచ్.శ్రీనివాసరావు స్వీకరించారు. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్ రాజ్, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఇంచార్జ్ ఏడియంహెచ్ఓ డాక్టర్ శిరీష, ట్రైనింగ్ డిటిడబ్ల్యూఓ తేజస్విని, ఏజెన్సీ డిఇఓ మల్లేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జి.డేవిడ్ రాజ్, ఎండి.యూసఫ్, సుబ్బయ్య, పిహెచ్ఓ చిట్టిబాబు, ఏడిఏ సిహెచ్‌కెవి.చౌదరి, డాక్టర్ ఇందిర, డాక్టర్ గోపిక, సిడిపిఓ సంధ్యారాణి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, రాజేంద్ర బాబు, మల్లికార్జున రావు, రామచంద్రమూర్తి, సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మడకం సావిత్రి, ఎంపీహెఓ పీటర్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఏపీవో శ్రీనివాసరావు

ఎపి జెన్‌కో కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని ఆందోళన

సీలేరు, మోతుగూడెం ఎపి జెన్‌కో కార్యాలయాల వద్ద ధర్నాలు చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు

ప్రజాశక్తి-సీలేరు

ఏపీ జెన్కో కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణమే రెగ్యులర్ చేయాలని కోరుతూ ఎపి జెన్‌కో కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యాన సోమవారం జికె.వీధి మండలం సీలేరు జెన్‌కో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. దీనికి ముందు స్థానిక సిఐటియు కార్యాలయం నుండి జెన్‌కో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులకు రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని పెద్ద ఎత్తున నినాదలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జెన్‌కో ఎస్ఇ సివిల్ కెకెవి.ప్రశాంత్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్యపడాల్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కరించకుంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు. ఏపీ జెన్కోలో ఎటువంటి రిక్రూట్మెంట్ జరిగిన నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని కోరారు. ఎపి జెన్‌కో కాంట్రాక్ట్ కార్మికుల సంఘం బ్రాంచ్ కార్యదర్శి విష్ణుకుమార్ మాట్లాడుతూ స్థానిక ఏపీ జెన్కో పరిధి హెల్త్ విభాగంలో కాంట్రాక్ట్ కార్మికులకు 365 రోజులు పని దినాలు కల్పించాలని, ఏపీ జెన్కోలో విధులు నిర్వహిస్తుండగా ప్రమాదన గురైన వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జి.సత్యనారాయణ, సిపిఎం మండల నాయకులు బాకూరు కోటేశ్వరరావు, యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్‌కె.సుభాన్, కాంట్రాక్ట్ కార్మికుల సంఘ అధ్యకులు బి.లక్ష్మణ్ విష్ణు కుమార్ అందజేశారు.ఏపీ జెన్కో కాంట్రాక్ట్ కార్మికులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

మోతుగూడెం : చింతూరు మండలం మోతుగూడెం ఏపీ జెన్కో చీఫ్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు ఆందోళన చేపట్టారు. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయకపోగా, వచ్చిన బెనిఫిట్స్ కూడా సరైన రీతులో ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బీవీ.రమణ, జె.రత్నాకర్, చింతా రాంబాబు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో రిజిస్టర్లు పోతే ఎవరు బాధ్యులు

మండల పరిషత్తు సమావేశంలో కొండపల్లి సర్పంచ్

ప్రజాశక్తి-రాజవొమ్మంగి

తమ సమస్యలు పరిష్కరించాలని గత ఏడు రోజులుగా అంగన్వాడీ వర్కర్లు సమ్మె చేస్తున్న నేపథ్యంలో అధికారులు తమ ఇష్టానుసారంగా అంగన్వాడీ కేంద్రాలు తాళాలు పగల గొట్టడం జరుగుతుందని, అందులో విలువైన సరుకులు, జనన మరణ రిజిస్టర్లు పోతే ఎవరు సమాధానం చెబుతారని మండలంలోని కొండపల్లి సర్పంచ్ కుంజం జగన్నాథం అధికారులను ప్రశ్నించారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అధికార, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా కొండపల్లి సర్పంచ్ కుంజం జగన్నాథం మాట్లాడుతూ అంగన్వాడి న్యాయమైన సమస్యలు పరిష్కారాన్ని కృషి చేయాలని కోరారు. చెరుకుంపాలెం, దూసరపాము, లబ్బర్తి ఎంపీటీసీలు మీనవల్లి సుబ్బారావు, ఎన్ సత్యనారాయణ, గొల్లపూడి పెద్దిరాజు తదితరులు మాట్లాడుతూ, గత ఏడాది ఎన్ని నిధులు మంజూరయ్యాయో వివరాలు ఎందుకు తెలపలేదని అధికారులను ప్రశ్నించారు. అధికారులు ప్రోటోకాల్ పాటించాలని సూచించారు. ఆయా శాఖలో జరిగిన అభివృద్ధి పనులు గూర్చి ఆయా శాఖల అధికారులు వివరించారు. మండల అభివద్ధికి ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎంపీపీ గోము వెంకటలక్ష్మి సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు జుర్ర రాజేశ్వరి, చప్పా చంద్రరాణి, సర్పంచుల సమైక్య అధ్యక్షులు కొంగర మురళీకృష్ణ, స్థానిక తాహసిల్దార్ సుబ్రమణ్య ఆచారి, ఎంపీడీవో లోకుల యాదగిరిశ్వరరావు, పలు పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-రంపచోడవరం : మండలంలోని బర్నగూడెం గ్రామంలో మాసిదోనియా చర్చ్‌లో పాస్టర్ డేవిడ్ రాజు ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసి డైరెక్టర్ దూడ స్మిత్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ రోజునే కాకుండా ప్రతి రోజూ క్రిస్మస్ లాగే సంఘం, ప్రతి ఒక్కరూ ఉండాలని, మన తోటి పేద వాళ్ళని మనతో సమానంగా చూసుకోవాలని కోరారు. అనంతరం వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కరుణాకర్, పాస్టర్ రత్నం, వాక్య బోధన చేసిన ఎలీషా, సంఘ సభ్యులు కర్నేంద్ర వర ప్రసాద్, రజిత, వరుణ్, తమన్, తదితరులు పాల్గొన్నారు.

నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

గంజాయి రవాణా నేరం

మాట్లాడుతున్న సిఐ

ప్రజాశక్తి-జి.మాడుగుల: గడుతురు పంచాయతీ కె.కోడపల్లి పంచాయతీలో పలు గ్రామాలను సోమవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ సందర్శించారు. గ్రామాలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గంజాయి సాగు, రవాణా చేయడం నేరమన్నారు.వీరిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో ఎటువంటి సమస్య ఉన్నా తమ వద్దకు తీసుకువస్తే పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాతే వెంకటరమణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

టెన్త్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి- పెదబయలు:స్థానిక రెసిడెన్సియల్ బాలుర పాఠశాలలో సోమవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ శంకర్ మాట్లాడుతూ, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై దృష్టి సారించామన్నారు. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల సహకారం శ్రద్ధ తప్పక ఉండాలని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ చిట్టిబాబు, మాజీ వైస్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు

గీతంలో ఐసిసి వార్షిక సమావేశాలు

ప్రజాశక్తి- మధురవాడ : కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో దేశంలోని ప్రఖ్యాత విద్యాసంస్థలలో ఏటా నిర్వహించే ఇండియన్ కంట్రోల్ కాన్ఫరెన్స్ (ఐసిసి) 9వ వార్షిక సమావేశాలను సోమవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రారంభించారు. గీతం వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం పాల్గొని, గీతం వర్సిటీ పరిశోధనలకు ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సిహెచ్. విజయశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశాలలో సైన్స్, ఇంజనీరింగ్ రీసెర్చి బోర్డు నిపుణుడు, ఐఐటి హైదరాబాద్ విశిష్ట ప్రొఫెసర్ ఎమ్.విద్యాసాగర్ ప్రసంగించారు. మూడు రోజుల పాటు జరిగే సమావేశాలలో దేశ, విదేశాలకు చెందిన 150 మంది సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. యంత్రాలను పనిచేయించడంలో కంట్రోల్ ఇంజనీరింగ్, అప్లైడ్ మేథమెటిక్స్ అంశాలను చర్చించడంతో పాటు డ్రోన్ హర్డ్‌వేర్ పరిజ్ఞానం, ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ వంటి అంశాలపై ప్రముఖల ప్రసంగాలను ఏర్పాటు చేశారు. ప్రఖ్యాత హర్వర్డ్ విశ్వవిద్యాలయం, పర్డు విశ్వవిద్యాలయాలతో పాటు దేశంలోని ఐఐటిలు నుంచి పరిశోధకులు హజరయ్యారు. టిసిఎస్ రీసెర్చి, ఎడ్యూటెక్, క్వాలిసిస్,, మేథ్‌వర్క్స్ వంటి ప్రముఖ పరిశ్రమల నిపుణులు పాల్గొన్నారు.

ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి- మధురవాడ: స్మార్ట్ మ్యానుఫ్యాక్చరింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ తదితర అంశాలపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులను అమెరికాలోని ప్రసిద్ధ కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ బల్క్ సాలిడ్ ఇన్నోవేషన్ సెంటర్ డైరక్టర్ ప్రొఫెసర్ దండు రాజు అవగాహన కల్పించారు. సోమవారం గీతం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిచిన కార్యక్రమంలో మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఆయా అంశాల్లో వస్తున్న మార్పులను సమగ్రంగా వివరించారు. అనంతరం విద్యార్థుల సందేహలను నివృత్తి చేసారు. అనంతరం గీతం ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్, ఇతర విభాగాలను సందర్శించారు. గీతం విశ్వవిద్యాలయం విద్యార్థులకు మేథో సహకారాన్ని అందస్తామని భరోసానిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్ ప్రొఫెసర్ నాగేంద్రప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ విజయశేఖర్, మెకానికల్ ఇంజనీరింగ్ అధిపతి ప్రొఫెసర్ శ్రీనివాస్, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్ డైరక్టర్ ప్రొఫెసర్ జివిఆర్.శర్మ పాల్గొన్నారు

సాయం అందిస్తున్న జనసేన నాయకులు

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సహాయం

ప్రజాశక్తి- విఆర్ పురం : మండలంలోని రాజపేట పంచాయతీ పరిధి సీతంపేట గ్రామంలో మూడు రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాన్ని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ములకాల సాయికృష్ణ ఆధ్వర్యంలో పరామర్శించారు. పార్టీ తరపున పదివేల రూపాయలు ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు, చీరలు, లుంగీలు, టవల్స్ అందించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కుర్ల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ భారీ ఆస్తి నష్టం జరిగిందని, కట్టుబట్టలతో రోడ్డున పడ్డ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పాపోలు శ్రీను, మారాసు గంగాధర్, పెద్దా, కొనతం శ్రీనివాస్, కెచ్చల పోసిరెడ్డి, బాగుల అంజనరావు, పెడపెట్ల పవన్ కళ్యాణ్, కోట్ల సాయిబాబు, ముంజపు సాయి, పండు దుర్గా ప్రసాద్, వెంకన్న, వాళ్ళ సాగర్, నందు, సాయి, వంశీ కుమార్, శ్రవణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాబ్ కేలండర్ ఏదీ ?

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చిన ప్రకారం రెండు లక్షలా 30 వేల ఉద్యోగాలకు తక్షణం నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. జాబ్ కేలండర్ ఏదీ ? అని నినదించారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ విశాఖ జిల్లా కార్యదర్శి యు.నాగరాజు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామారావు, నిరుద్యోగ జెఎసి రాష్ట్ర కన్వీనర్ సిద్ధిక్ మాట్లాడారు. ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేయడంపై మండిపడ్డారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీను, ఎఐవైఎఫ్ నాయకులు చరణ్, సూర్య, కిరణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

జిందాల్‌తో చీకటి ఒప్పందాన్ని బయటపెట్టాలి : సిపిఎం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జిందాల్ స్టీల్‌తో జరిగిన చీకటి ఒప్పందాన్ని బహిర్గతం చేసి, విశాఖ ఉక్కును పూర్తి స్థాయి సామర్థ్యంతో నడిపే చర్యలను వెంటనే చేపట్టాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. సోమవారం జగదాంబ దరి ఎన్‌పిఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ ఉక్కును స్ట్రాటజిక్ సేల్ పేరుతో వంద శాతం అమ్మకానికి పెట్టిన కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్లాంటును, కార్మికులను సంక్షోభంలోకి నెడుతోందన్నారు. సంవత్సరానికి 2 లక్షల టన్నులు ఉత్పత్తి చేసే బ్లాస్ట్ ఫర్నేస్ 3ని రెండు సంవత్సరాలుగా మూసి వేశారన్నారు. ఏడాదికి కోటి టన్నులు ఇనుప ఖనిజం ప్లాంటుకు అవసరం ఉందన్నారు. దీనిని కిరండోల్, బచేరీ, బైలదిల్లా గనుల నుంచి ఇంతవరకూ సరఫరా చేసేవారని, ఈ ఏడాది 40 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేశారని తెలిపారు. ఆ గనులు ప్రైవేటు వారికి ఇచ్చి స్టీల్‌ప్లాంట్‌కు బళ్లారి, దోనమలై గనుల నుంచి ఖనిజం తెచ్చుకోమంటున్నారన్నారు. దీని వల్ల రవాణా, ఉత్పత్తి ఖర్చు పెరిగి ప్లాంటు నష్టాల్లోకి పోతుందని తెలిపారు. బ్లాస్టపర్నేస్‌ను నడపాలనే పేరుతో జిందాల్ స్టీల్‌తో రహస్య మంతనాలు జరపడం తగదన్నారు.

బైలదిల్లా గనుల నుంచి ఖనిజం ఎందుకు ఇవ్వరు ?, జిందాల్‌ను ఎందుకు రంగంలో దించుతున్నారు ? అని జగ్గునాయుడు ప్రశ్నించారు. ఇన్ని కష్టాల్లోనూ ఈ సంవత్సరం గత తొమ్మిది నెలల్లో ప్లాంటు 19 వేల కోట్లు టర్నోవర్ సాధించిందని తెలిపారు. అయినప్పటికీ 4500 మంది ఎగ్జిక్యూటివ్స్‌కు ఈ నెల 50 శాతం మాత్రమే జీతాలు చెల్లించారని, నాన్ ఎగ్జిక్యూటివ్‌కు జీతాలు కష్టమని బెదిరిస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టు కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదన్నారు. కేంద్రం ఇంత ద్రోహానికి పూనుకుంటే ఎందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నిలదీయడం లేదని, ప్లాంటును కాపాడే కృషి ఎందుకు చేయడం లేదని జగ్గునాయుడు ప్రశ్నించారు.

సమస్యలపై 'ఉపాధి' ఫీల్డ్ అసిస్టెంట్ల ధర్నా

చింతూరులో ఎపిఒకు వినతిపత్రం ఇస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

పాడేరులో ధర్నా చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

ప్రజాశక్తి-చింతూరు :ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, 17 సంవత్సరాల సర్వీసును గుర్తించాలని కోరుతూ స్థానిక ఐటిడిఎ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఐటిడిఎ ఏపీవో కె.సుజాతకు వినతి పత్రాన్ని అందజేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు మున్సిపాలిటీ పరిధిలో విలీనమైన గ్రామ పంచాయతీలలో ప్రత్యామ్నాయ ఉపాధి చూపించాలని, అర్హత అనుభవం కలిగిన ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రమోషన్ కల్పించాలని, మండల స్థాయిలో బదిలీ సౌకర్యం కల్పించాలని, జెఎమ్ఎస్ఎంఎస్ లేకుండా అందరినీ ఫీల్డ్ అసిస్టెంట్లుగా పరిగణించి జీతాలు చెల్లించాలని, ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఉపాధి కూలీలకు 200 రోజుల పని దినాలు, రోజుకు వేతనం 600 చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొమరం రామకృష్ణ, ఉపాధ్యక్షులు అప్పారావు, కార్యదర్శి శంకర్, కోశాధికారి దుర్గారావు, శ్రీపతి శ్రీను, బాలరాజు, బజ్జి రామారావు, 4 మండలాల ఎఫ్ఏలు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి : సిఐటియు

పాడేరు: జాతీయ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని అల్లూరి సీతారామరాజు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. ఏపీ గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం కలెక్టర్ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి ఆయన మాట్లాడుతూ, పెరిగిన ధరలతో రూ 6000 వేతనంతో ఎలా బతకాలని ప్రశ్నించారు. కనీస వేతనం చట్ట ప్రకారం రూ.26000 చెల్లించాలని, అదేవిధంగా పని దినాల టార్గెట్ విధానం రద్దు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు మరణించిన ఫీల్డ్ అసిస్టెంట్లకు పది లక్షలు ఎక్స్‌గ్రేషియా అమలు చేయాలని తెలిపారు. అర్హత కలిగిన ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మైదాన ప్రాంతంలో వంద రోజులు పని దినాలు అయితే గిరిజన ప్రాంతంలో 150 రోజులు పనులు కల్పిస్తున్నామని అందుకు ప్రభుత్వం అదనంగా వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్ఓకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామస్వామి, కార్యదర్శి కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, మహేష్, రాణి, ప్రసాద్, కామేశ్వరరావు, శ్రీను, జగదీష్ పాల్గొన్నారు.

జిఒ 3 చట్టబద్ధతపై సిఎం ప్రకటన చేయాలి

ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్

ప్రజాశక్తి-పాడేరు: గిరిజన హక్కులు చట్టాలను ఒక్కొక్కటిగా కాలరాస్తూ .. బోయ వాల్మీకి బెంతు ఒరియాలను ఎస్టి జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీ తీర్మానం చేసి, చింతపల్లి మండలం ఎర్రవరం లో హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం అటవీ భూముల్ని అదానికి కట్టబెట్టేందుకు సిఎం జగన్ చింతపల్లిలో పర్యటిస్తున్నా పలు ప్రజా సంఘాల నేతలు విమర్శించారు. జీఓ 3 రద్దుతో ఆదివాసులకు నూరు శాతం ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసి ఆదివాసీలను నిండా ముంచి వేసి ఈనెల 21న చింతపల్లిలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ చేస్తున్న పర్యటన ఎవరి కోసమని? ఎందుకోసమని? ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ ప్రశ్నిస్తోంది.

సోమవారం స్థానిక విలేకరులతో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ మాట్లాడుతూ, ఆదివాసి షెడ్యూల్ జిల్లాలో జీవో 3 రద్దు గురుకులం, శిశు సంక్షేమ శాఖల్లో ప్రభుత్వం ఆదివాసులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసిందని విమర్శించారు. ఐటీడీఏ పరిధిలో ఆదివాసి స్పెషల్ డిఎస్సి నిర్వహణలో ప్రభుత్వం తాత్సారం చేస్తూ ఆదివాసి యువతకు మోసం చేసిందన్నారు. చింతపల్లి అనంతగిరి మండలాల్లో హైడ్రోపవర్ ప్రాజెక్టుల కోసం అటవీ భూముల్ని ఆదానికి కట్టబెట్టేందుకు ఈ పర్యటన చేస్తున్నారా అని సూటిగా ప్రశ్నించారు.ఆదివాసి ప్రాంతంలో ఆదివాసి హక్కులు, చట్టాలు అమలు చేయకుండా అటవీ సవరణ చట్టం పేరుతో గ్రామ సభలకు ఉన్న అధికారాలు తొలగించి కార్పొరేట్ కంపెనీలతో జతకట్టి ఆదివాసి ప్రాంతంలో ఉన్న అపారమైన ఖనిజ సంపద కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నారని విమర్శించారు. ఆదివాసి ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ముందు ఆదివాసులకు ఏమి చేస్తారో ప్రకటించాలన్నారు. ఆదివాసి ప్రాంతంలో జగనన్న ఇల్లు పట్టాలు ఇచ్చి ఇప్పటివరకు ఒక్క ఇల్లు కూడా నిర్మాణం చేయలేదని, ఆదివాసులకు 45 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు.

పేదలకు ఆరోగ్యశ్రీ వరం

- అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

ప్రజాశక్తి-పాడేరు: పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకం గొప్ప వరమని అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణ స్పష్టం చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సోమవారం తాడేపల్లిలోని సి. ఎం. క్యాంప్ కార్యాలయం నుండి ఆరోగ్యశ్రీ అవగాహనా కార్యక్రమం ప్రారంభాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా కలెక్టరేట్ నుండి వీక్షించారు.

ఈ సందర్భంగా ఎం ఎల్ ఎ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆరోగ్య శ్రీ సేవలు చేరువ చేస్తోందన్నారు. జిల్లాలో ముందుగా 1500 మందికి ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరయ్యాయని చెప్పారు. ఆరోగ్యశ్రీ లబ్దిదారులు మెరుగైన వైద్య సేవలు పొందాలని సూచించారు. లబ్దిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేసారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యశ్రీ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఫాల్గుణ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పి. అంబేద్కర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జమాల్ భాషా, జిల్లా క్షయ నివారణాధికారి టి.విశ్వేశ్వర నాయుడు, డిసిహెచ్ఎస్ కృష్ణారావు, చెట్టి వినయ్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి హయాంలో..

ప్రజాస్వామ్యంపై తీవ్ర దాడి

వ్యవస్థలన్నీ ధ్వంసం - కష్టాల్లో ప్రజలు
స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు అంగీకరించేది లేదు
యువగళం పాదయాత్ర ముగింపులో నారా లోకేష్
చివరి రోజు ఎక్కడికక్కడ ఘన స్వాగతం - వేలాదిగా తరలివచ్చిన టిడిపి కార్యకర్తలు

ప్రజాశక్తి - గాజువాక, ఉక్కునగరం

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రజాస్వామ్యంపై దాడి తీవ్రమైందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. చిత్తూరు జిల్లా కుప్పంలో ఈ ఏడాది జనవరి 27న ప్రారంభమైన ఆయన యువగళం పాదయాత్ర 226 రోజులపాటు 3132 కిలోమీటర్లు సాగి విశాఖలోని అగనంపూడి శివాజీనగర్ వద్ద ముగిసింది. అక్కడ ఏర్పాటు చేసిన పైలాన్‌ను కార్యకర్తల జయజయధ్వానాల నడుమ లోకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలనూ జగన్ ధ్వంసం చేశాడని విమర్శించారు. ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారని తెలిపారు. యువగళం యాత్ర ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకున్నానని అన్నారు. ఉక్కునగరంలోని సిడబ్ల్యుసి-1 నుంచి సోమవారం ఆయన యాత్ర ప్రారంభమై నెహ్రూ పార్కు, తెలుగు తల్లి విగ్రహం, వై.జంక్షన్, గంగవరం పోర్టు, చినగంట్యాడ, జగ్గు జంక్షన్, వడ్లపూడి, కూర్మన్నపాలెం మీదుగా అగనంపూడి వరకూ సాగింది. యాత్రలో లోకేష్ వెంట తల్లి నారా భువనేశ్వరి, అత్త నందమూరి వసుంధరా దేవి, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, మాజీ అధ్యక్షులు కిమిడి కళావెంకట్రావు, ఉభయగోదావరి జిల్లాల సమన్వయకర్త ప్రత్తిపాటి పుల్లారావు, నాయకులు శ్రీభరత్, కొల్లు రవీంద్ర, పల్లా శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

యాత్ర ముగింపు సందర్భంగా పైలాన్ వద్ద కుటుంబీకులతో లోకేష్

లోకేష్‌ను కలిసిన విశాఖ ఉక్కు నిర్వాసితులు

విశాఖ ఉక్కు నిర్వాసితుల ఐక్యవేదిక ప్రతినిధులు లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సమస్యలను చెప్పుకున్నారు. అందుకు ఆయన స్పందిస్తూ ఎంతో చరిత్ర కలిగిన స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవాల్సిన అవసరముందన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవంతో ముడివడి ఉన్న ఇటువంటి ప్రతిష్టాత్మకమైన సంస్థను ప్రైవేటీకరణ చేస్తుంటే కేసులకు భయపడి జగన్మోహన్ రెడ్డి నోరు మెదపడం లేదన్నారు. కొందరు బడా పారిశ్రామికవేత్తలతో కుమ్మక్కై ఖాళీగా ఉన్న సుమారు 8 వేల ఎకరాల భూములను అడ్డగోలుగా దోచుకునేందుకు జగన్ వ్యూహరచన చేశారన్నారు. ఐదు కోట్ల మంది ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టి జగన్ రెడ్డి కమీషన్ల కోసం, ప్లాంట్‌లో వాటాల కోసం ఆరాటపడడం అత్యంత దుర్మార్గమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై పార్లమెంటులో గళం వినిపిస్తుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అంగీకరించబోమని స్పష్టం చేశారు. నిర్వాసితులకు అన్యాయం జరగకుండా అవసరమైన చర్యలు చేపడతామన్నారు. లోకేష్ యాత్రకు చివరి రోజు అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. వేలాది మంది తెలుగుదేశం అభిమానులు పాల్గొన్నారు. పూలవర్షం కురిపించారు.

విశాఖలో విస్తరణకు మారిట్రానిక్స్ ప్రణాళికలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సెంటెనా గ్రూప్ కంపెనీకి చెందిన ప్రముఖ మెరైన్ ఎక్విప్‌మెంట్ అండ్ మెరైన్ స్పేర్ పార్ట్స్ సప్లయర్, సిస్టమ్ ఇంటిగ్రేటర్ మారిట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఎంఐపియల్) విశాఖ నగరంలో తన భారీ విస్తరణకు ప్రణాళికలు చేపట్టినట్టు మారిట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఎన్.వెంకటేశన్ తెలిపారు. భారీ టర్నోవర్ సాధించే దిశగా అడుగులు వేస్తూ నగరంలో తన సముద్ర సంబంధిత టెక్నాలజీ ఆర్డర్లను అనేక రెట్లు పెంచుకోవాలని చూస్తోందని వెల్లడించారు. సోమవారం ఉదయం నగరంలోని ప్రముఖ హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

ప్రపంచ తెలుగు మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : ఆంధ్ర సారస్వత పరిషత్ - చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలోని గైట్ కళాశాలలో జనవరి 5, 6, 7 తేదీలలో జరుగనున్న రెండో ప్రపంచ తెలుగు మహాసభల పోస్టర్‌ను ఆంధ్ర యూనివర్సిటీ తెలుగు విభాగాధిపతి జర్రా అప్పారావు ఆవిష్కరించారు. తెలుగు పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు అవసరమన్నారు.

ఎమ్మెల్యే వాసుపల్లి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : దక్షిణ నియోజకవర్గంలో వివిధ వార్డులలో రకరకాల దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పది మందికి ఒక్కొక్కరిరీ రూ.5 వేలు చొప్పున ఆర్థిక సాయాన్ని తన సొంత నిధుల నుంచి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అందజేశారు. సోమవారం బాధితుల ఇళ్లకు వెళ్లి వారికి ఆ మొత్తాలను పంపిణీ చేశారు.

కాలుష్య రహిత విశాఖే లక్ష్యం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : కాలుష్య రహిత విశాఖనే తమ లక్ష్యమని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ అన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ఎకో-జీరో పొల్యూషన్ నేపథ్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ వారంలో సోమవారం తప్పకుండా ప్రజా రవాణాను వినియోగించాలని జివిఎంసి కోరుతోందన్నారు. ఆ పిలుపునకు తాను సైతం అంటూ సోమవారం కమిషనర్ జివిఎంసి ప్రధాన కార్యాలయానికి సైకిల్ పై విధులకు హాజరై పలువురికి స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో రోజు రోజుకూ కాలుష్యం పెరుగుతుండటంతో నగర పర్యావరణ పరిరక్షణ దిశగా ప్రణాళికలు రచించామన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల పెన్ డౌన్

నిరసన చేపడుతున్న ఉద్యోగులు

ప్రజాశక్తి-డుంబ్రిగుడ : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష (ఎస్ఎస్ఏ) ఉద్యోగులు ఈనెల 16 నుంచి పెన్ డౌన్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఇందులో భాగంగా సోమవారం మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట సిఆర్‌పిలు పెన్‌డౌన్ చేపట్టారు. ఈ సందర్భంగా సిఆర్‌పిలు మాట్లాడుతూ, గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను, న్యాయమైన ఇతర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు పద్మ, నాగేంద్ర, సింహబలుడు, తదితరులు పాల్గొన్నారు.

యువగళం సభను జయప్రదం చేయాలి

మాట్లాడుతున్న బుజ్జిబాబు

ప్రజాశక్తి- అనంతగిరి:: నారా లోకేష్ యువగళం ముగింపు సందర్భంగా ఈనెల 20న విజయనగరం జిల్లా పోలిపల్లిలో నిర్వహించే విజయోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్షులు టి బుజ్జి బాబు కోరారు. సోమవారం మండల కేంద్రంలో టిడిపి నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోకేష్ యువ్వగళం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తరలిరావాలన్నారు. 1టిడిపి మాజీ జిల్లా ఛైర్ పర్సన్ కె. అప్పారావు, సర్పంచ్ జె.అప్పారావు, మాజీ సర్పంచ్ బి.రామయ్య, మండల నాయకులు దొన్ను పాల్గొన్నారు

భూహక్కు చట్టం రద్దు కోరుతూ న్యాయవాదులు విధుల బహిష్కరణ

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : రాజ్యాంగ విరుద్ధమైన భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్‌తో విశాఖ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నుంచి ఈనెల 25 వరకు కోర్టు విధులు బహిష్కరిస్తున్నట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు చింతపల్లి రాంబాబు తెలిపారు. సోమవారం జరిగిన అత్యవసర సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు. చేశారు భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలని గడచిన 25రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు వివిధ రకాలుగా నిరసనలు, ఆందోళనలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో ఆందోళనను తీవ్రతరం చేసే చర్యల్లో భాగంగా సోమవారం నుంచి వారం రోజులపాటు కోర్టు విధులు బహిష్కరిస్తున్నట్లు న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి పైలా శ్రీనివాసరావు వెల్లడించారు. పలువురు సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ ఇటు ప్రజలకు, అటు న్యాయవాదులకు ఇబ్బందికరమైన భూహక్కు చట్టాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కు తీసుకోకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

నిత్యావసర సరుకులు అందజేసిన యుటిఎఫ్ నాయకులు

ఎంఆర్‌సి ఉద్యోగులకు యుటిఎఫ్ సహాయం

ప్రజాశక్తి-రంపచోడవరం : జీతాలు లేక కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్న రంపచోడవరం ఎంఆర్‌సి సిబ్బందికి ఎపి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) మండల శాఖ తరపున రూ.10వేలు విలువైన నిత్యావసర సరుకులు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కేవీబీ సత్యనారాయణ, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు విల్సన్, కార్యదర్శి విశ్వరాజు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సనాతన, వెంగళరావు, సూరిబాబు, టాల్‌స్టాయ్ బాబు, లింగన్న, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చింత చెట్టు కొమ్మ పడి ఇల్లు ధ్వంసం

ప్రజాశక్తి -సీలేరు : జీకే వీధి మండలం దారకొండ పంచాయతీ కొంగపాకల గ్రామంలో తగ్గి అనసూయ ఇంటిపై ఆదివారం అర్ధరాత్రి సమయంలో పక్కనే ఉన్న చెంతచెట్టు కొమ్మ విరిగిపడింది. దీంతో ఇంటిపై కప్పు రేకులు పగిలిపోయి ధ్వంసమైంది. ఇంట్లో నిద్రిస్తున్న అనుసూయ, ఆమె పిల్లలకు చిన్నచిన్న గాయాలయ్యాయి. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కొంతకాలం క్రితం తన భర్త చనిపోయారని, అప్పుడు నుంచి కూలి పనులు చేసుకుని పిల్లలను పోషించుకుంటున్నారని తెలిపారు. తనకు సరైన ఇల్లు కూడా లేదని, ఉన్న కాస్త ఇల్లు ఇప్పుడు ధ్వంసం కావంతో రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-రంపచోడవరం : మండలంలోని ఆకూరు గ్రామంలో సోమవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో రంపచోడవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వంతల రాజేశ్వరి, మాజీ శాసన సభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబూ రమేష్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్‌కు చెందిన నాయకులు పల్లాల మాధవ్ రెడ్డి ఆధ్వర్యంలో 27 కుటుంబాలు టీడీపీలో చేరారు. వారికి వంతల రాజేశ్వరి తదితరులు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రంపచోడవరం మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ కారం సింహాచలం, నాయకులు నిరంజనీ దేవి, పాక రాజు, కుంజం బాపన్న దొర, దారా వెంకన్న, ఉగ్గారాల భాస్కర్రావు, నెరం వీరాస్వామి, నెరం అబ్బులు, కోసు నాగన్న దొర, అబ్బాయి రెడ్డి, రేవుల పండురెడ్డి, జోసెఫ్, పండా కృష్ణమూర్తి, కారం రాజగోపాల్ పాల్గొన్నారు.

మార్కెట్లోకి 'సంపూర్ణ' హెయిర్ ఆయిల్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : మారికో ప్రీమియం హెయిర్ న్యూరిష్‌మెంట్ బ్రాండ్ పారాచూట్ అడ్వాన్స్‌డ్ కేశ సంరక్షణలో భాగంగా సంపూర్ణ హెయిర్ ఆయిల్‌ను విడుదల చేసినట్టు మారికో లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సోమశ్రీ బోస్ అవస్తి తెలిపారు. ప్రముఖ హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సంపూర్ణ కోకోనట్ హెయిర్ ఆయిల్ వినియోగదారులకు ఒత్తైన, పొడవాటి, నల్లని జుట్టును అందించడంలో తిరుగులేని పరిష్కారాన్ని అందిస్తుందన్నారు. శిరోజ సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి దోహదపడుతుందన్నారు.

'సమగ్ర శిక్ష' సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : సమగ్ర శిక్ష పరిధిలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బందికి మూడు నెలల నుంచి జీతాలు చెల్లించకపోవడం సరికాదని, వెంటనే వారి జీతాలు చెల్లించి, మినిమం టైంస్కేల్ వర్తింపజేయాలని యుటిఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.నాగేశ్వరరావు, టిఆర్.అంబేద్కర్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు.